15–04–2020

అమరావతి

# కోవిడ్ –19 నివారణా చర్యలపై సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష

- అమరావతి:రాష్ట్రంలో కోవిడ్‌విస్తరణ, పరీక్షలు, పాజిటివ్‌గా నమోదైన కేసుల వివరాలను సీఎంకు అందించిన అధికారులు
- మరో నాలుగైదు రోజుల్లో కోవిడ్ –19 పరీక్షల రోజువారీ సామర్థ్యం 2వేల నుంచి 4వేలకు పెంచుతామన్న అధికారులు
- ప్రస్తుతం రోజుకు 2100కుపైగా పరీక్షలు చేస్తున్నామన్న అధికారులు
- ట్రూనాట్ పరికరాలను వినియోగించుకుని పరీక్షల సామర్థ్యాన్ని పెంచుతామన్న అధికారులు
- కుటుంబ సర్వేద్వారా గుర్తించిన సుమారు 32వేల మందికి కూడా పరీక్షలు చేయాలన్న సీఎం
- వీరికి పరీక్షలు ప్రారంభిస్తున్నామన్న అధికారులు
- ఇవి అయిన తర్వాత ర్యాండమ్‌గా పరీక్షలు చేయాలని సీఎం ఆదేశాలు
- మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ర్యాండమ్ పరీక్షలు చేయాలి: సీఎం
- క్వారంటైన్ సెంటర్లలో సదుపాయాలపై సీఎం మరోసారి ఆరా
- ప్రతిరోజూ ప్రతి మనిషికి  భోజనం, బెడ్‌కోసం, దుప్పటికోసం రూ. 500లు
- ప్రతిరోజూ ప్రతిమనిషికి రూ. 50లు పారిశుద్ధ్యం కోసం,
- ఇతరత్రా ఖర్చులకోసం రోజుకు రూ.50లు,
- ప్రయాణ ఖర్చుల కింద క్వారంటైన్ సెంటర్‌కు రూ.300లు, తిరుగు ప్రయాణంకోసం కూడా మరో రూ.300లు ఖర్చు చేస్తున్నట్టుగా వెల్లడించిన అధికారులు
- డబుల్ రూం లేదా, సింగిల్‌రూం ఇస్తున్నామని వెల్లడించిన అధికారులు

- క్వారంటైన్ సెంటర్లలో మెడికల్ ప్రోటోకాల్ పూర్తిచేసుకుని తిరిగి ఇళ్లకు పంపించేటప్పుడు బీదలకు కనీసం రూ.2వేలు ఆర్థిక సహాయం చేయాలన్న సీఎం
- వాళ్లు ఇంటికి వెళ్లిన తర్వాత కూడా పాటించాల్సిన జాగ్రత్తలను సూచించండి
- ప్రతి వారం కూడా వాళ్లు పరీక్షలు చేయించుకునేలా చూడాలన్న సీఎం
- క్వారంటైన్ సెంటర్లలో ఏమేమి ఉండాలన్నదానిపై ఎస్ఓపీని దిగువ అధికారులకు పంపించాలన్న సీఎం
- ఫ్రంట్ లైన్లో ఉన్నవారికి, ఎమర్జెన్సీ సేవలు అందిస్తున్నవారి ఆరోగ్య పరిరక్షణలో జాగ్రత్త వహించాలన్న సీఎం
- అరటి, పుచ్చ ఉత్పత్తులకు మార్కెటింగ్‌పై దృష్టిపెట్టాలని సీఎం ఆదేశం
- రైతులను ఆదుకోవడానికి తీసుకోవాల్సిన అన్ని చర్యలూ తీసుకోవాలన్న సీఎం
- వంటనూనెల ధరలపై దృష్టిపెట్టాలని సీఎం ఆదేశం
- ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్న సీఎం
- సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం ఆళ్లనాని, మంత్రులు బొత్స సత్యన్నారాయణ, మోపిదేవి వెంకటరమణ, కురసాల కన్నబాబు.
- సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్‌సహా అధికారులు హాజరు.